# భగవద్గీతలో ఏముంది



వ్యాసుడు &



భీష్ముడు



ద్రోణాచార్యుడు



కర్ణుడు



గాంధారి



యుధిష్ఠిరుడు &
ధర్మరాజు



భీముడు & భీమసేనుడు
వృకోదరుడు



అర్జునుడు &
విజయుడు



నకులుడు &
సహదేవుడు







& SANATANA DHARMAM & DHARMO RAKSHATI RAKSHITAHA

అమరనధ్ అమర్

# telugu By



Sri. Chinna.c. Amaranath
Punganur, Chittoor-517247
Andhra predesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



01.) గీతలో ఎన్ని శ్లోకములు గలవు?
జ.) గీతలో 700 శ్లోకములు కలవు.

02.) గీతలో ఎన్ని అధ్యాయములు కలవు ?
జ. గీతలో 18 అధ్యాయములు కలవు.

03.) భగవద్గీత ఏ పవిత్ర గ్రంధంలోనిది ?
జ.) మహా భారతమునందలి భీష్మ పర్వంలో గీత వివరింప బడినది.

04.) గీతలో గల అధ్యాయముల పేర్లేమి?
జ.) 1) అర్జున విషాద యోగము 2) సాంఖ్య యోగము
3) కర్మ యోగము 4) జ్ఞాన యోగము 5) కర్మసన్యాస యోగము
6) ఆత్మ సంయమ యోగము 7) విజ్ఞాన యోగము
8) అక్షర పరబ్రహ్మ యోగము 9. రాజ విద్యారాజగుహ్య యోగము
10) విభూతి యోగము 11) విశ్వరూప సందర్శన యోగము
12) భక్తి యోగము 13) క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగము
14) గుణత్రయ విభాగ యోగము 15) పురుషోత్తమ ప్రాప్తి యోగము
16) దైవాసుర సంపద్విభాగ యోగము 17) శ్రద్ధాత్రయ విభాగ యోగము
18) మోక్ష సన్యాస యోగము.

05.) యోగమనగా నేమి?
జ.) యోగమనగా జీవాత్మ పరమాత్మలో లీనమగుట యోగమనగా దైవాన్ని చేర్చుమార్గము యోగమనగా ఆనందం సమత్వమే యోగము చిత్త వృత్తిని విరోధించునదే యోగము.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



**06.) "యోగం" అంటే అర్థం ఏమిటి?**
జ. ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుంది. హఠయోగములో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహధారుడ్యాన్ని, ముఖ వర్చస్సుని ఇనుమడింప చేస్తుంది. భగవంతునితో సం యోగము చెందుటే యోగం. అంతేకాకుండా భగవంతుని చేరే మార్గము (గమ్యము) .

**07.) భగవద్గీతలో యోగం ఏవిధంగా నిర్వచింపబడినది?**
జ. "కర్మను కాశలమ్ యోగ:" అన్నది గీత. అంటే నిర్దేశించిన పనిని హృదయపూర్వకంగా , శక్తి వంచన లేకుండా చేయడమే యోగం.
"యోగ: చిత్త వృత్తి నిరోద:" అంటే బాహ్య అంతర ఇంద్రియములను నిగ్రహించి - బుద్దిని,మనస్సును నిలిపి వుంచేదే యోగం. 'సమత్వం యోగముచ్యతే" - అనగా అన్ని సమయాలలోనూ సమత్వ భావనను కలిగియుండటం యోగం.

**08.) భగవద్గీతలో ప్రధానమైన యోగములు ఏవి?**
జ. కర్మ యోగము, భక్తి యోగము, జ్ఞాన యోగము , రాజ యోగము.

**09.) కర్మ యోగము అంటే ఏమిటి?**
జ. కర్మ యోగము అంటే ప్రతి వ్యక్తీ తనకు నిర్దేశించిన పనిని నిస్వార్థముగా, ప్రతి ఫలాపేక్ష లేకుండా త్రికరణ శుద్ధిగా చేయుట.

**10.) మనస్సును ఎలా నియంత్రించగలం?**
జ. ఇంద్రియాలకు సేవకుడు కాకుండా ఇంద్రియాలకు అధిపతిగా బుద్ధి ఉండాలి. బుద్ధిని అనుసరించాలి మనస్సు. మానవుడు మనస్సును ఆధీనలో పెట్టుకుని వ్యవహరిస్తే అంత మంచి జరుగుతుంది

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



**11.) మనస్సు అనగా ఏమిటి?**
**జ.** సంకల్ప వికల్పములతో , కోరికలతో కూడినది మనస్సు.

**12.) జ్ఞానము ఎన్ని రకములు?**
**జ.** జ్ఞానము - లౌకికము (భౌతికము) , ఆధ్యాత్మికము (దైవిక సంబంధమైన) అని రెండు రకములు.

**13.) జ్ఞానము ఏవిధంగా పొందగలము?**
**జ.** జ్ఞాన సంపాదనకు ముఖ్యంగా కావలిసింది శ్రద్ధ మరియు అచంచల ఆత్మ విశ్వాసము. అసక్తి, స్థిరత్వము , నిశ్చయము కలిసి రూపుదిద్దుకున్నదే శ్రద్ధ అంటే.

**14.) "రాజ యోగ" మనగా ఏమిటి?**
**జ.** ధ్యానం వలన అనగా ప్రత్యక్షానుభూతి వలన దివ్యత్వానుభూతి పొందుటకు సంబంధించినది రాజయోగము.

**15.) అర్జునుడు: సగుణారాధకులు,నిర్గుణారాధకులు వీరిద్దరిలో ఎవరు శ్రేష్ఠులు?**
**జ.)** నిత్యం తమ మనసులో నన్నే ఏకాగ్రచిత్తంతో ఉపాసించే భక్తులే శ్రేష్ఠులు.నిరాకార నా రూపాన్ని పూజించువారు. ద్వంద్వాతీతులు.ఇంద్రియ నిగ్రహం కలిగి సర్వవ్యాపము నిశ్చలము,నిత్యసత్యము ఐన నా నిరాకారమును పూజించువారు కూడా నన్నే పొందుతారు. మనసును, బుద్ధిని నా యందే లగ్నం చేసి ధ్యానిస్తే నీవు నా యందే ఉంటావు. మనసు లగ్నం చేయడం కాకపోతే అభ్యాసయోగంతో ప్రయత్నించు. అది కూడా కష్టమైతే నాకు ఇష్టమైన పనులు చెయ్యి. అది కూడా సాధ్యం కానిచో నన్ను శరణు పొంది నీ సర్వ కర్మఫలాలు నాకు సమర్పించు. అభ్యాసం కంటే జ్ఞానం ,అంతకంటే ధ్యానం దానికన్నా కర్మఫలత్యాగం శ్రేష్ఠం. త్యాగం వలనే శాంతి కలుగుతుంది. కోరికలు లేనివాడు, దొరికినదానితో తృప్తిచెందేవాడు, మౌనియై, స్థిరనివాసం లేక, స్థిరచిత్తం కలిగిన భక్తుడే నాకు ప్రియుడు. పైన చెప్పిన ధర్మాన్ని నమ్మి ఆచరించి నన్ను ఉపాసించేవాడు నాకు అత్యంత ఇష్టుడు.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



16.) అర్జునుని శ్రీ కృష్ణుడు అనేక నామాలతో గీతలో సంబోధించాడు. అవి ఏవి?
1) అర్జున: - పవిత్రమైన, నిర్మలమైన మనసు గలవాడు. 2) పార్థ: - పృధివి (భూమి యొక్క) పుత్రుడు. పృధి అను పేరు కుంతీదేవికి కలదు. అంతే కాక భూమి యొక్క పుత్రుడు అంటే ప్రపంచ మానవులందరికీ ప్రతినిధి పార్థుడు.
3) కౌంతేయ - సావధానంగా దైవబోధను వినగలిగేవాడు.
4) అనసూయ - అసూయ లేనివాడు. 5) కురునందన - కార్యమును చేయుటలో ఆనందమును అనుభవించువాడు. 6) పరంతప - యుద్ధములో శత్రువులను తపింప చేయువాడు. 7) విజయ - ఎల్లప్పుడూ జయమునే పొందువాడు.
8) గుడాకేశ - యింద్రియ నిగ్రహం గలవాడు. 9) ధనంజయ - జ్ఞాన ధనమును పొందినవాడు. 10) పాండవ - పాండవరాజు కుమారుడు (తెల్లదనము) సాత్వికగుణము , నిర్మలతత్వం గలిగి పరిశుద్ధమైనవాడు .

17.) గీత ఎక్కడ, ఎప్పుడు , ఎవరికి చెప్పబడినది?
జ.) గీత కురుక్షేత్రంలో కౌరవ, పాండవుల యుద్ధారంభంలో అర్జునునికి శ్రీ కృష్ణపరమాత్మచే చెప్పబడినది.

18.) భగవద్గీత కాలం? జ.) భగవద్గీత ఎప్పుడు వ్రాయబడినదో పూర్తిగా నిర్ధారణ కాలేదు,మహాభారత ఇతిహాసమునందలి వివిధ ఖగోళ ఆధారల అనుసరించి, మహాభారత కాలాన్ని క్రీస్తు పూర్వం 3137 గా చెప్పబడుతున్నాయి. ఈ తారీఖులు హిందువుల విశ్వాసమైన కలియుగారంభమై 5000 సంవత్సరాలు అయినాయి అనేదానికి అనుకూలంగానే ఉన్నాయి. పురాణాలను అనుసరించి మాత్రం క్రీస్తుపూర్వం 2500 గా చెప్పబడుతున్నాయి. పాశ్చాత్య విద్వాంసులు మాత్రం ఈ తారీఖులు క్రీస్తు పూర్వం 2000 సంవత్సరాలుగా చెప్పుచున్నారు.

19.) భగవద్గీతను లిఖించినదెవరు?
జ.) విఘ్నేశ్వరుడు.

20). భగవద్గీత మహాభారతంలోని ఏ పర్వములోని భాగము?
జ.) భీష్మ పర్వము.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



21). భగవద్గీత ఎవరు ఎవరికి బోధించెను?
జ.) శ్రీకృష్ణుడు అర్జునునికి.

22). భగవద్గీత ఏ సంగ్రామ సమయంలో ఆవిర్భవించెను?
జ.) కురుక్షేత్ర సంగ్రామము.

23). భగవద్గీత బోధింపబడిన సమయంలో ఎవరెవరికి సంగ్రామము ప్రారంభమయ్యెను?
జ.) కౌరవ పాండవులకు.

24). పాండవులలో ఎవరికి శ్రీకృష్ణుడు రథసారధిగా వుండెను?
జ.) అర్జునుడు.

25). వేదములలో తాను ఏ వేదమని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) సామవేదము.

26). మహాభారత సంగ్రామ ప్రారంభంలో శ్రీకృష్ణుడు పూరించిన శంఖం పేరేమిటి?
జ.) పాంచజన్యము.

27). "నా శరీర వృద్ధికి తల్లిపాలు ఎంతగా ఉపయోగపడినవో, నా బుద్ధి వికాసమునకు భగవద్గీత అంతకంటే ఎక్కువ ఉపయోగపడినది" అని చెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడెవరు?
జ.) వినోబా భావే.

28). "సంశయములు నన్నావరించినపడు, సంకటములు సంప్రాప్తమైనపుడు, నిరాశా నిస్పృహలు జనించినపుడు నేను భగవద్గీత తెరచి చూచెదను. అందు ఏదో ఒక శ్లోకము నన్నూరడించును." అని చెప్పిన స్వాతంత్ర్య సమరయోధుడెవరు?
జ.) మహాత్మా గాంధీ.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



29). భగవద్గీతకు ప్రథమ ప్రచారకుడెవరు?
జ.) సంజయుడు.
30). సేనానాయకులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) కుమారస్వామి.

31). మహాభారత సంగ్రామ ప్రారంభంలో అర్జునుడు ఊదిన శంఖం పేరేమిటి?
జ.) దేవదత్తము.

32). భగవద్గీత యందు వ్యాసునిచే ఎన్ని ఛందస్సులు వాడబడినవి?
జ.) ఐదు. (అనుష్టుప్, ఇంద్రవజ్ర, ఉపేంద్రవజ్ర, ఉపజాతి, విపరీతపూర్వ.)

33). భగవద్గీతను సాక్షాత్తుగా (లైవ్) వినినవారెవరు?
జ.) నలుగురు. అర్జునుడు, వ్యాసుడు, సంజయుడు, హనుమంతుడు.

34). ఆయుధమును ధరించిన వారిలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) శ్రీరామచంద్రుడు.

35). భగవద్గీత యందు శ్రీకృష్ణునికి వాడబడిన ఏవైనా మూడు నామధేయములు?
జ.) అచ్యుత, అనంత, జనార్ధన.

36). భగవద్గీత యందు అర్జునునికి వాడబడిన ఏవైనా మూడు నామధేయములు?
జ.) ధనుంజయ, పార్ధ, కిరీటి.

37). శ్రీకృష్ణపరమాత్మ తన అవతార సమయంలో రెండు గానములు చేసెను.
ఒకటి మురళీగానం. మరి రెండవది ఏమిటి?
జ.) గీతా గానం.
38). "ది సాంగ్ ఆఫ్ సెలెస్టియల్" అనే పేరుతో భగవద్గీతను ఆంగ్లభాషలో
పద్యరూపమున వ్రాసిన ఆంగ్లకవి ఎవరు?
జ.) ఎడ్విన్ ఆర్నాల్డ్.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



39). మహాభారత సంగ్రామ ప్రారంభంలో భీముడు ఊదిన శంఖం పేరేమిటి?
జ.) పౌండ్రము.

40). ఏకాదశ రుద్రులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) శంకరుడు.

41). భగవద్గీత ఏ వేదములోనిది?
పంచమ వేదం-మహాభారతం.

42). ద్వాదశాదిత్యులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) విష్ణువు
43). భగవద్గీత మొదటి అధ్యాయం పేరేమిటి?
జ.) అర్జున విషాద యోగము.

44). భగవద్గీత మొదటి అధ్యాయంలో చెప్పబడిన మహారథుడు అనగా ఎంతమంది యోధులతో ఒక్కడే యుద్ధము చేయగలడు?
జ.) పదివేలమంది.

45). మహాభారత సంగ్రామ ప్రారంభంలో ధర్మరాజు ఊదిన శంఖం పేరేమిటి?
జ.) అనంతవిజయము.

46). భగవద్గీత మొదటి శ్లోకం ఏ పదం (శబ్దము)తో ప్రారంభమవుతుంది?
జ.) "ధర్మ" - శబ్దముతో గీత ప్రారంభమయినది.

47). ధృతరాష్ట్రునికి మహాభారత యుద్ధంలో జరుగుతున్న ప్రతీ విషయమును గీత సంవాదముతో సహా ఎప్పటికపుడు ప్రత్యక్షంగా (లైవ్) వివరించినదెవరు?
జ.) సంజయుడు.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



48). భగవద్గీత ప్రకారం మహాభారత సంగ్రామం మొదటిరోజున పాండవుల తరపున వ్యూహ రచన చేసినది ఎవరు?
జ.)దృష్టద్యుమ్నుడు.

49). ఆయుధములలో తాను ఏ ఆయుధమని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) వజ్రాయుధము.

50). మహాభారత సంగ్రామం మొదటి రోజున పాండవుల యుద్ధవ్యూహము పేరేమిటి?
జ.) వజ్ర వ్యూహం.

51). గీతా సంవాదము జరిగిన మహాభారత సంగ్రామ మొదటి రోజున కౌరవుల సేనాపతి ఎవరు?
జ.) భీష్ముడు.

52). సర్పములలో తాను ఏ సర్పమని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) వాసుకి.

53). అనేక తలలు గల నాగులలో తాను ఏ నాగునని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) అనంతుడు.

54). మహాభారత సంగ్రామ ప్రారంభంలో నకులుడు ఊదిన శంఖం పేరేమిటి?
జ.) సుఘోషము.

55). అర్జునుని ధనస్సు పేరేమిటి?
జ.) గాండీవము.

56). జీవునకు ఈ శరీరమునందు ఎన్ని అవస్థలు కలుగునని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) నాలుగు. (బాల్యము, యౌవనము, వార్థక్యము, దేహాంతర ప్రాప్తి)

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



57). నదులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) గంగానది.

58). ఆత్మ యెట్టిది?
జ.) నాశరహితమైనది.

59). కొంత ఆచరించి మధ్యలో వదిలివేసిననూ నిష్ఫలము కాని కర్మను ఏమందురు?
జ.) నిష్కామ కర్మ.

60). మనుజునకు దేనియందు అధికారము కలదు?
జ.) కర్మలు చేయుటయందు మాత్రమే. (ఫలమునాశించుట యందులేదు.)
61). అర్జునుడు ఎవరి లక్షణములు-భాష, నివాసము, నడవడిక తెలుపమని శ్రీకృష్ణుని అడిగెను?
జ.) స్థితప్రజ్ఞుడు (జీవన్ముక్తుని లక్షణములు.)

62). వృక్షములలో తాను ఏ వృక్షమని శ్రీ కృష్ణుడు చెప్పెను?
జ.) రావిచెట్టు.

63). పంచభూతములచే నాశనము పొందనిది ఏది?
జ.) ఆత్మ.
64). మహాభారత సంగ్రామ ప్రారంభంలో సహదేవుడు ఊదిన శంఖం పేరేమిటి?
జ.) మణిపుష్పకము.

65). ప్రపంచమున పూర్ణానందమెచట లభించును?
జ.) ఆత్మయందు.

66). మహాభారత సంగ్రామంలో అర్జునుని రధముయొక్క జెండాపై గలవానరుడెవరు
జ.) హనుమంతుడు.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



67.) పక్షులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) గరుత్మంతుడు.

68). ఏ జంతువు వలె యోగి అయినవాడు తన ఇంద్రియములను వెనుకకు మరల్చును?
జ.) తాబేలు.

69). కర్మచేయుట మేలా, చేయకుండుట మేలా?
జ.) చేయుటయే మేలు.

70). బ్రహ్మదేవుడు ప్రజలను సృష్టించునపుడు వారితో సహా మఱి వేనిని సృష్టించిరి?
జ.) యజ్ఞములు (సత్కార్యములు, దైవకార్యములు)

71). వివేకవంతుడు కర్మలను ఎందుకు చేయవలెను?
జ.) లోక క్షేమం కొరకు.

72). ఆవులలో తాను ఏ ఆవునని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) కామధేనువు.

73). స్వధర్మ, పరధర్మములలో ఏది శ్రేష్ఠమైనది?
జ.) స్వధర్మము.

74). పొగచేత అగ్నియు, మురికిచేత అద్దము, మావిచేత గర్భమందలి శిశువు కప్పబడి వున్నట్లు ఆత్మజ్ఞానము దేనిచే కప్పబడియుండును?
జ.) కామము చేత.

75). దేని ప్రేరణచే జీవుడు తాను వద్దనుకొన్ననూ పాపమును చేయుచున్నాడు?
జ.) కామము యొక్క ప్రేరణచే.

అమరనథ్ అమర్



# భగవద్గీతలో ఏముంది

76). భగవంతుడెపుడు అవతరించును?
జ.) ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధిపొందునపుడు.

77). అసురులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ప్రహ్లాదుడు.

78). గంధర్వులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) చిత్రరథుడు.

78). హృదయ శుద్ధి తద్వారా మోక్షము దేనివలన కలుగగలదు?
జ.) జ్ఞానతపస్సు.

79). జ్ఞానప్రాప్తి వలన కలుగు ఫలితమేమిటి?
జ.) పరమశాంతి.

80). ఆత్మధ్యానమును అభ్యసించుచున్న యోగి యొక్క మనస్సు దేనితో పోల్చవచ్చు?
జ.) గాలిలేనిచోట గల దీపంతో.

81). ఏ సాధనములచేత మనస్సు నిగ్రహింపబడగలదు?
జ.) అభ్యాసము, వైరాగ్యము.

82). భయంకరమైన మాయను దాటుట ఎట్లు?
జ.) భగవంతుని శరణుపొందుట వలన.

83). భగవంతుని సేవించువారిని ఎన్నిరకములుగా శ్రీకృష్ణుడు వర్గీకరించెను?
జ.) నాలుగు రకాలు (ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని.)

84). భగవత్స్వరూపమును ఎవరు తెలిసికొనలేరు?
జ.) అజ్ఞానులు.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



**85)**. విద్యలలోకెల్లా శ్రేష్ఠమైనది, అతిరహస్యమైనది ఏది?
**జ.)** బ్రహ్మవిద్య.

**86)**. మహర్షులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
**జ.)** భృగు మహర్షి.

**87)**. బ్రహ్మవిద్యకు అర్హత యేమి?
**జ.)** హృదయ శుద్ధి, అసూయాది దుర్గుణరాహిత్యము.

**88)**. ఆకాశమునందు వాయువు వలె, సమస్త ప్రాణికోటి ఎక్కడ స్థితిగలిగి యున్నది?
**జ.)** పరమాత్మయందు.

**89)**. గొప్ప దుర్మార్గుడు సన్మార్గుడెట్లు కాగలడు?
**జ.)** పరమాత్మయందు అనన్యభక్తిచే.

**90)**. ఎప్పటికీ దుర్గతి పొందనది ఎవరు?
**జ.)** భగవంతుని భక్తుడు.
**91)**. సమస్త ప్రాణికోటి యొక్క హృదయాంతరాళములందు నివసించు ప్రత్యగాత్మ ఎవరు?
**జ.)** సాక్షాత్తు పరమాత్మయే.

**92)**. ఇంద్రియములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
**జ.)** మనస్సు.

**93)**. పర్వతములలో తాను ఏ పర్వతమని శ్రీకృష్ణుడు చెప్పెను?
**జ.)** మేరువు.

**94)**. పురోహితులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
**జ.)** బృహస్పతి.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



95). వాక్కులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ఓం కారము.

96). యజ్ఞములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు నుడివెను?
జ.) జప యజ్ఞము.

97). ఏనుగులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ఐరావతము.
95). వాక్కులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ఓం కారము.

96). యజ్ఞములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు నుడివెను?
జ.) జప యజ్ఞము.

97). ఏనుగులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ఐరావతము.

98). గుర్రములలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ఉచ్చైశ్శ్రవసము.

99). శ్రీకృష్ణ భగవానునిచే ఆహారము ఎన్ని రకమలుగా పేర్కొనబడెను?
జ.) మూడు (సాత్విక, రాజస, తామసాహారము)

100). దేవఋషులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.)నారదుడు.

101). సిద్ధులలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) కపిల మునీంద్రుడు.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



102). భగవద్గీత చివరి అధ్యాయము పేరేమిటి?
జ.) మోక్షసన్యాస యోగము.

103). లెక్కపెట్టువారిలో తాను ఎవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) కాలము.

104). జలచరాలలో తానెవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) మొసలి.

105). ఆత్మను దేహమునందు ఉంచుటకు కారణమైన మూడు గుణములేవి?
జ.) సత్త్వ, రజ, తమో గుణములు.

106) వేగముగా సంచరిస్తూ పవిత్రమొనర్చు వారిలో తానెవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) వాయువు.

107) భక్తియోగమైన పన్నెండవ అధ్యాయంలో భక్తుని లక్షణములు మొత్తము ఎన్ని చెప్పబడెను?
జ.) 35.

108) విద్యలోల తాను ఏ విద్యనని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) ఆధ్యాత్మ విద్య.

109). రాగద్వేష రహితముగా, తత్త్వ నిశ్చయము కొరకు వాదించువారిలో తానెవరని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) వాదము.

110). అక్షరములలో తాను ఏ అక్షరమని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) "అ"-కారము.

అమరనధ్ అమర్

# భగవద్గీతలో ఏముంది



111). భగవంతుని విశ్వరూప సందర్శనమును ఎవరు మాత్రమే చూసెను?
జ.) అర్జునుడు. (వ్యాసుడు, వ్యాసుని వరం వలన సంజయుడు, రథ ధ్వజంపై అదృశ్యరూపంలో వున్న హనుమంతుడు కూడా)

112). మాసములలో తాను ఏ మాసమునని శ్రీకృష్ణుడు చెప్పెను?
జ.) మార్గశిరము.

113). క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగమైన 13వ అధ్యాయములో జ్ఞానగుణములు మొత్తము ఎన్ని చెప్పబడెను?
జ.) 20 (ఇరువది).

114). శ్రీకృష్ణ భగవానునిచే దైవగుణములు ఎన్ని పేర్కొనబడెను?
జ.) 26 (ఇరువదియారు).

115). శ్రీకృష్ణ భగవానునిచే అసుర గుణములు ఎన్ని పేర్కొనబడెను?
జ.) 6 (ఆరు).

116). తపస్సులెన్ని రకములు?
జ.) మూడు (శారీరక, వాచిక, మానసిక)

117). పరబ్రహ్మమునకు ఎన్నిపేర్లు కలవు?
జ.) మూడు (ఓమ్, తత్, సత్).

118) మోక్షమును పొందుటకు కర్మలను వదలవలెనా?
జ.) లేదు. కర్మలు చేయునపుడు భగవంతుని యందు మనస్సు లగ్నమై వుండవలెను.

119). సంజయుడు ఎవరి అనుగ్రహముచే ఈ గీతాసంవాదమును నేరుగా (లైవ్) వినగలిగెను?
జ.) వేదవ్యాసుడు.

అమరనథ్ అమర్

# భగవద్గీతలో ఏముంది









